
కీర్తనలు

# కృష్ణ లీలలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు

# శ్రీకృష్ణలీలలు

## నాటక భజన కీర్తనలు


గ్రంథకర్త

బళ్ల రామరాజు కవిగారు





ప్రకాశకులు

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,

సంస్కృతాంధ్ర బుక్‌డిపో (స్థా. 1882) రాజమండ్రి.


[కాపీరైటు రిజిష్టర్డు] 1957 వెల 0-8-0

# ఇందువచ్చు పాత్రలు

## -: పురుషులు :-

కంసుడు - కృష్ణుని మేనమామ

గోపబాలురు...

గొల్లచందుడు - రాధ పెనిమిటి

కాళింగుడు - ఉరగరాజు

దేవేంద్రుడు - స్వర్గాధిపతి

అక్రూరుడు - రాయభారి

గొల్లలు...

వసుదేవుడు - కృష్ణునితండ్రి

సేవకుడు...

శ్రీకృష్ణుడు...

నందుడు - కృ॥ పెం॥ తండ్రి

బలరాముడు - కృష్ణునిఅన్న

## -: స్త్రీలు :-

దేవకి - కృష్ణునితల్లి

యోగమాయ - నందునింటబుట్టినబాలిక

రోహిణి - బలరామునితల్లి

పూతకి - రాక్షసి

హేమలత - గొల్లది

చంద్రి - రాధ అత్తగారు

మల్లిక, లలిత, పుష్పవేణి, చంపకమాల, వాసంతిక, తరళ
మనోరమ, మంజరి, సారంగి - మొ॥ వారు గోపికలు
ఇంకను సందర్భానుసారముగా వత్తురు.

శ్రీ

శుభమస్తు - అవిఘ్నమస్తు

శ్రీ పంచముఖి వీరహనుమాన్ తుభ్యన్నమః

# శ్రీ కృష్ణలీలలు

## నాటక భజన కీర్తనలు

క॥ శ్రీ లావణ్యము మీరగ
నాలోకించియును సత్య ననవరతంబున్
మేలంబాడెదు యోగో
పాలుండిడుగాత కృతికి భాగ్యోదయమున్.

### —♦ విఘ్నేశ్వర ప్రార్థన ♦—

1. కాంభోజిరాగం—మిశ్ర

ప॥ బ్రోవుమయ్య గణనాథా ॥బ్రో॥

అ॥ దేవమాకునీవెదిక్కు। త్రిగుణరహిత చిద్విలాస ॥బ్రో॥

1 సమతభేద మేమిలేని। స్వామివనుచు నెరనమ్మితి మమత
మీర వేడుకొన్న। మారుబలుక వేమిసేతు ॥బ్రో॥

2 సకలవిద్యలకు గురుడవు సర్వమయుడవాదిసాక్షి వకలం
క గుణుండవయ్య। ప్రకటింపగ నెంతవాడ ॥బ్రో॥

3 పాయసముంద్రాక్షఫలతేనె। పాలచెక్కెరలు కుడుములు
హాయిమీదగ్రోలు మప్ప। మేయరమ్మ ప్రార్థించెద ॥బ్రో॥

4 రామరాజ వరదనన్ను। రక్షింపగ లేచిరమ్మ కామిత
మందార। నమస్కారము లొనరించువాడ ॥బ్రో॥

## —* సరస్వతీ ప్రార్థన *—

2. మోహనరాగం—తిశ్ర

ప॥ నెరనమ్మితినినూ భారతి ॥నె॥

అ॥ వరములొసగి బ్రోవుమమ్మ । సురుచిరాంగి! నలువ రాణివె ॥నె॥

1 తల్లి ప్రణవసుస్వరూప । దాసహృదయ కల్పవల్లి పల్లవ పాణిరో ననుదయ । పాలించుము లాలించుము ॥నె॥

2 కలకల నగుమొగముతోడ । గానుపింపు మమ్మవేగ పిలువగానె నానోటను । బలుకుమమ్మ శార్వాణి ॥నె॥

3 కరయుగంబుమోడ్చి నమ । స్కారం బొనరించువాడ బిరుదుసార్థకంబుగాగ । బిడ్డరీతినాదరించు ॥నె॥

# కథా ప్రారంభము

కంసుడు, వసుదేవుడు, దేవకి, కొందరుసేవకులు—ప్రవేశము.

కంసు : ( దేవకి జుట్టుపట్టుకొని లాగుచు ) ఓసీ! నీచాత్మురాలా! సోదరిభావమూని నిన్నింకమన్నింతునని దలంపకుము.

మ. వినుమునీయష్టమ గర్భమందుదయమా వీరుండునన్జంపునం
చనివిన్పించెనుమిన్నునన్ గనుక నేచందాన నిన్వీడుదో
వనితా లెమ్మిక మారుపల్కకుము నన్ వారింపగాలేరు; నం
దనులన్ గాంచెదుదయాశమానుమిక నోదార్భాగ్యమా దేవకీ

ఇంతకుమున్ను జనించిన శిశువులను వధించియుంటిని. ఇప్పుడు నీకష్టగర్భము ప్రారంభమైనదిక నిన్నిటులుంచ గూడదు జాగుసేయకరమ్మా. (అనిలాగును)

వసు : (కంసుని బ్రతిమాలుచు) అయ్యో! బావా! నీకిదేమి అన్యాయము. నీవు పెంచిన వృక్షమును నీవే నిర్మూలింప దలంచుచుంటివి కదా!

3. దైలాగు హిం. తోడిరాగం—త్రిశ్ర

ప॥ వలదు! వలదు! త్వరపడకుము । వదలుమింక మనవినుము॥
అ॥ బలవంతముగా సోదరి । ప్రాణంబులదీయనేల ॥వ॥
1 వీరుండవు, శూరుండవు । వినయసుగుణ చరితుండవు నా
రీమణులనుజంపుట । న్యాయమగునె, ధర్మమగునె ॥వ॥
కం. ప॥ చాలుచాలు పోపోరా । చక్కట్లులుజెప్పరాకు ॥చా॥
అ॥ కాలమింకమూడె నాదు । కత్తివ్రేటుకడ్డులేదు ॥చా॥
1 చావుయనుచువిడువనన్ను । జంపువాడుకలుగనుండె గాన
నింకమారుకోనుడు । కరుణబూనువాడగాను ॥చా॥
వసు–2 సారెచీరలిచ్చిమిగుల । సంతోషముగాజూడక మారణ
జేయుగ బూనుట । ధారుణి నెందైనగలదె ॥వ॥
కం–2 తనకుమాలినట్టి ధర్మ । మెవరనుండ దెచ్చపైన విను
మునాదు ప్రాణికన్న । ఘనతగాను చెల్లెలైన ॥చా॥
వసు–3 రామరాజ వరదుడింక । రక్షింపక బోడునమ్మ
భామనింక విడచిపెట్టి । బావా నాదుమనవివినుము ॥వ॥

కంసు : ఓరీ! నీహితవచనంబులింక జాలింపుము. నాకు ధర్మాధర్మము లెరింగింపనక్కర లేదుపొమ్ము. (త్రోసివేయును)

దేవ : (కంసునికాళ్ళమీదపడి) అన్నా! నా మనవి యాలింపవా?

4. జంగ్లా రాగం—తిశ్ర

ప॥ ఎందుకింత కోపము నీ । డెందమందు సోదరా ॥ఎం॥

అ॥ వందనంబు జేతునన్న । వదలుమయ్య; కంసయ్య ॥ఎం॥

1 కటకట ననుజంపనీదు । కరయుగ మెట్లాడు దైవఘటన నూత్ర మున్న మాన్ప । కర్తలెవరు త్రిజగంబుల ॥ఎం॥

2 గారవమున ననుజూతువు । కల్మష మెరుగవు వంశము పేరుమాపజూతువకట । పెద్దవునీకిదితగునా ॥ఎం॥

3 రామరాజ వరదుడెమన రక్షకుడగు నమ్మమయ్య కామక్రోధము లడచియు । గౌరవంబు నొందుమయ్య ॥ఎం॥

వ॥ మందభాగ్యురాలను నన్నేటికి శ్రమ బెట్టెదవు రక్షింపుము.

కంసు : ఛీ! ఛీ! కులటా! మారుమాటాడక నోరు మూయుము.

వసు : బావా! నీకిదిధర్మము కాదుసుమా!

కంసు : ధర్మమో! అధర్మమో! ఇక నా పూనిక మానువాడగాను. దేవకీ జాగుచేయక నీ యిష్టదైవమును ప్రార్థింపుము.

వసు : అక్కటా! బావా ! నీకిదియేమి వెర్రి భ్రాంతి ? గర్భమునగలశిశువు విరోధ కారణమున నిష్కారణముగా నీ సోదరి నంత మొందింప జూచుచుంటివే ? నా హితమువిని యాపయి నీ యిష్టమువచ్చినట్లు జేయుము.

కంసు : అయిన నది యెట్టిదో యెరింగింపుము.

వసు : గీ॥ కలతవడవేల నష్టమ గర్భమనుచు
శిశువు జనియించినంత నీచేతికిత్తు
మయ్య గావున మమువీడు మయ్య ! నమ్ము
వలదు సోదరి నక్కటా బలిమిజంప.

కంసు : అట్లయిన పూర్వమువలెనే మీరంతవరకు నీ చెరసాలలోనే యుండుడు. సేవకులారా ! దేవకి ప్రసవించిన తక్షణమే నాకు వర్తమానమంపుడు. మరల వీరల నెప్పటివలె బంధీకృతులను జేయుడు.

సేవ : చిత్తము.

(అందరు నిష్క్రమింతురు.)

## —◆ శ్రీకృష్ణ జననము ◆—

(దేవకీ వసుదేవులు చెరసాలలో విచారించుట.)

వసు : (విచారముతో) అక్కటా! సర్వేశ్వరా ! నీ మాయలనంతములు కదా !

### 5. ధన్యాసిరాగం—చతురశ్ర

ప॥ దేవదేవ ! మమ్ము బ్రోవరా।దివ్యస్వరూపసందర్శనమిచ్చియు

ఆ॥ కావరమూనియుకంసుడక్కటా—గాసిలబెట్టుచుండెదైవమా మి। భావికమిక నెట్లుజరుగనున్నదో ప్రాణములీ చెరసాలకర్పిత మొ। దేవకి యష్టమగర్భపిండమిక — దిక్కులేక పరితపించు చున్నది ॥దే॥

2. పరిపరివిధముల దీనతదోపగ। ప్రార్థించినమా మొరవినబడదో
పరమాత్ముడవప్రమేయువంతా। భక్తరక్షణాకృపావిచక్షణ

మి॥ స్మరణమాత్రమంతెగాక మేమిక। సలుపునట్టిదేదిలేదునిక్క
ము చరణయుగము నమ్మినాముర మ్మిక। సాకుమయ్య
రామరాజవరదా ॥దే॥

దేవ : నాథా! మనమీ చెరసాలనింక నెన్నిపాట్లు బడ వలసి యున్నదోగదా! అయ్యో! నేడేమోకాని నాకు మిగుల సంకటమగుచున్నది. ఇప్పటి కర్ధరాత్రియైనది.

మ॥ అదియేమో ; భయమయ్యె ; నాహృదయమందారాట
మెచ్చయ్యె
నెమ్మదిలేకుండెను నొప్పులయె నకటా। మూరాడ ని
య్యర్ధరాత్రి దయాశూన్యులువీరు బందిగమునన్ దిక్కెవ్వ
రున్నారు యాపదదాటింపగ నేమిసేయుదును నేపాపాత్ము
లన్ గదా.

దేవ : అక్కటా! నాకు మిక్కుటమగు నొప్పులు కలుగుచున్నవి. నాథా! మీ యుత్తరీయమును కొంచెమడ్డుగా తెరవేయుడు.

వసు : దేవీ! అట్లనేవేయుదును. ( తెరవేయును )

( శ్రీ కృష్ణుడు జన్మించును )

దేవకి - 6 బిలహరి రాగం—చతురశ్ర

ప॥ జగదీశ్వర! సర్వేశ్వర! శ్రీకర|జనన మొందినావా! తండ్రీ॥

అ॥నిగమవేద్య!నిర్వికార!నిర్గుణ। నిరుపమానదివ్యరూప తేజా

మి॥ భగవంతుడవని నమ్మితినామది । పాలింపగ దయగల్గె న నేటికి సుగుణాకర ! నేపూర్వజన్మమున । సుకృతము జేయగ నిన్నుగంటినో ॥జ॥

2 మందభాగ్యరాల దిక్కులేకను । మరణ మొంద జూచు నాకు నేత్రానంద మొసగి మాయపన్నినావా । నల్లనయ్య నా ముద్దుభాగ్యము.

మిశ్ర॥ బందిగమునబడి యష్టకష్టములు । బడుచునుంటిమి నిద్రహారమెరుగక । నందన పరమాత్మ దేవ మాయొర । నా లకింపు రామరాజవరదా ॥జ॥

కృష్ణుడు : తల్లీ! విచారింపకుము. మీ పూర్వజన్మ సుకృతంబున జేసి, నేను నీ గర్భమునబుట్టితి అష్టమగర్భమున జన్మించిన శిశువునుజంప కంసుడూహించియున్నాడు. గావున నన్నీరాత్రియే వ్రేపల్లెకుగొనిపోయి నందునింటనుంచి, యట నున్న యోగమాయ యను కన్యను గొనిరమ్మని మాతండ్రి నంపుము. పరులెవ్వ రాయనను గన్గొనకుండులాగున నదృశ్య ప్రభావ మొసంగితి నరుగుమనుచు.

దేవకి : తండ్రీ! అవశ్యమటులనే యొనర్తుము.

( వసుదేవుడు కృష్ణునితో నిష్క్రమించును. )

దేవ : ఆహా! నేడెట్టి సుదినము.

గీ. జీవితాశను గోల్పోయి చెరవసించు
కష్టదశమాన్ప పాపపు కన్నుదోయి
కాదిమధ్యాంత రహిత దైవట్టివాడు
దర్శనంబిచ్చె నావెర్రి తండ్రినేడు.

వసు : [బాలికతో ప్రవేశించి] దేవీ! పరమాత్మ నాజ్ఞానుసారముగా నీబాలికను గొనివచ్చితిని, నింకమీద నేమి జరుగునో తెలియదు.

బాలిక : ఊ! ఊ! ఊ! ఊ! [ఏడ్చును]

సేవకుడు : [దద్దరిల్లి] ఒరే! ఒరే! లెగుండిరా! మన దేవకమ్మ నీళ్ళాడింది కాబోసురా! పిల్లోడేడుత్తుండాడురా రాజుగార్కి సెప్తేగాని, మనపానాలుమీద కొత్తది పదండిరా! పదండిరా.

(సేవకులుపోయి కంసునితో మరల ప్రవేశింతురు)

కంసు : దేవకీ! ఏదీ నీబాలునిటు దెమ్ము.

దేవ—సోదరా! మన్నించి నాకుపుత్రభిక్షదయసేయువా?

కంసు : ఛీ! ఛీ! మారుమాటాడక నోరుమూయుము శీఘ్రమే బాలునిటు దెమ్ము.

దేవ : (బతిమాలుచు) అన్యాయముసేయుట నీకు తగునా?

7. కాంభోజరాగం—ఆది

ప॥వందనమయ్యనానందను॥పై కోపమొందక రక్షించుసోదరా

అ॥ బందిగమందున బడవైచిమమ్ముల । బాధింపుచుంటివి ప్రారబ్ధకర్మమో ॥వం॥

మి॥ డెందమందు నాగ్రహంబుమానుము । సుందరాంగి మేనగోడలిది నీ । సందియమ్ముమీడుమింకనైనను । జంపసాహ సంబే నయ్యయో ॥వం॥

2 ఏలరతామస మేలరనాబిడ్డ । జోలికిరాకుమ జాలినిబూనరా బాలనుజంపుట భావ్యముగాదయ్య। పాలనజేసి నాప్రార్థన వినుమయ్యా ॥వం॥

మి॥ పాలముంచినను నీళ్ళముంచినను । భారమునీయదెసు మ్మి వేణుగోపాలు రామరాజవరదు వైరము । బాయుమన్న కంసన్న శుభంబగు ॥వం॥

దేవ : అన్నా! బాలుడైన నీకపకారముగాని, బాలిక నిన్నేమిసేయును. దయయుంచి నాబిడ్డజోలికి రాకుము.

కంసు : మూఢాత్మురాలా! పెక్కుమాటలాడక నీ బిడ్డనొసగెదవా? బలాత్కారముగా గొనుమందువా?

దేవ : అన్నా! బలాత్కారమేల? నీ యిష్టమువచ్చినట్లు చేయుము.

(ఏడ్చుచు యిచ్చును.)

కంసు : (పుచ్చుకొని) ఆహా! మదీప్సితమిప్పటికి దీరినది. దేవకి యష్టమగర్భ శిశువు కొన్నినిమిషములలో నా కత్తివ్రేటు చవిచూడనున్నది.

(పైకెగరవేయ, యోగమాయగామారి)

యోగ : ఓరీ! కంసాధమా!

8. బేగడ రాగం — తిశ్ర

ప॥ బాలహంతకా నీ । ప్రజ్ఞమాని పోపోరా ॥బా॥

అ॥ చాలుర నీవెంతకైన । సాహసుండవే యగుదువు ॥బా॥

1 పాపమనక చెరసాలకు । పంపి చెల్లెలను బావను రాపిడి చేసితివకటా! । రాజనామమేలకాల్చ ॥బా॥

2 ననుజంపగ ఖడ్గమెత్తి । నావుగాని సీతరమా వినుసీకం ఠము ద్రెంపగ । విశ్వామయుడు గలడొకండు.

(అంతర్థానముగును.)

కంసు : అక్కటా! ఎంతమోసపోతిని ననుజంపు విశ్వ మయుడొకడు గలడట. కానిమ్ము. వాడేతావులనుండెనో సర్వలోకములు శోధించి చంపెదగాక. ఓరీ సేవకా! మద్విరోధి నంతమొందించు నంతవరకు, దేవకీవసుదేవులను కారా గృహమునుండి విడచిపెట్టవలదు. వీరలను మరల బంధీకృతులను జేయుము.

(నిష్క్రమింపును)

సేవ : రండమ్మా రండి! రా అమ్మా.

(దేవకీ వసుదేవులను చెరసాలలో పెట్టుదురు)

—♦ పూతకి వధ ♦—

(వ్రేపల్లెలో నందునింట గోపికలు కృష్ణుని నిద్రింప జోలపాడుదురు)

9. బిలహరి రాగం — ఏకతాళం.

1 జో ముద్దుకృష్ణయ్య । జో నందబాలా
జోజో చిదానంద । జోజో ముకుందా ॥జో॥

2 నీలమేఘశ్యామ । నిద్రింపుమయ్యా
బాలార్క సమతేజ । బవళింపుమయ్య ॥జో॥
3 నాదత్రయాతీత । భేదరహితాత్మ
వేదాంతవేద్య శ్రీ । వేణుగోపాలా ॥జో॥
4 రామకవిపాల శ్రీర । మ్య గుణాలోలా
కామితాశ్రితరక్ష । కనకమయ చేలా ॥జో॥

( కృష్ణుడు పోరు పెట్టును )

రోహిణి : ఇదేమమ్మా ! నేడేమోకాని పిల్లవాడు పోరుమానకున్నాడు.

యశో : నాయనా ! నా ముద్దులకృష్ణా ! నేడేలరా పోరుబెట్టుచున్నావు. పాలిచ్చెద రాతండ్రీ !

( పాలిచ్చిబోవ మానక ఏడ్చును )

రాధ : యశోదమ్మా ! పిల్లవానికి గాలిసోకిన దేమో నమ్మా ! మంత్రించి విభూతిపెట్టిన బాగుండునమ్మా !

పూత : (ప్రవేశించి) ఆహా ! ఇదియే మంచి సమయము. బాలుడేడ్చు చున్నవాడు. పాలిచ్చునెపమూని విషము ద్రావించెదగాక.

గీ॥ నాపతిని జంపు దుష్టు డీ నందునింట
గలడటంచును ప్రజలెల్ల బలుకవినియు

వానినెటులైన మఱిందింప బూనిచనుల
విసముపూరించి వచ్చితి వేగనిటకు.

అయ్యో! చంటిబిడ్డనాలాగు నేడ్పింతు రేమమ్మా!
ఏడీ నేపాలిచ్చెద నీ బాలునొకసారి నాకివ్వండమ్మా.

యశో : అయ్యో తల్లీ! మాబాలు డితరులపాలు
ద్రాగబోడమ్మా.

పూత : చాలుచాలు నిదేమిచిత్రము. చంటివాడే
మెరుగునమ్మా.

( బాలునిపుచ్చుకుని పాలివ్వబోవ కృష్ణుడు గట్టిగాపీల్చును )

పూత : అయ్యో అయ్యో! చచ్చిపోతిని చచ్చిపోతిని.
బాబోయి ( ఏడ్చును )

యశో : అదేమమ్మా అదేమమ్మా! అయ్యో అయ్యో
( ఆశ్చర్యపడుదురు )

పూత : హా కృష్ణా కృష్ణా! రక్షింపుము రక్షింపుము.

10. హిం. ముఖారిరాగం—తిశ్ర

ప॥ కరుణజూడుమయ్యా । నను ॥క॥

అ॥ శరణుశరణు మాంపాహి! చరణయుగములంటినాను॥

1 దేవదేవ నీమహిమలు । తెలియనేరకిటులైతిని గావు
మయ్యా జగధీశా । కళ్యాణపరంధామ ॥క॥

2 సామాన్యుడ వనుచునిన్ను । జంపబూని వచ్చినాను
పామరత్వ మెడలెనాకు పరమపదవి దయసేయుము ॥క॥

3 తామసగుణరహితనీకు । దాసోహముజేయుదాన రామ
రాజ వరదనన్ను । రక్షింపుము గోపబాల ॥క॥

( హాహాకారము సేయుచు పూతకి నేలమీదపడిచచ్చును )

రోహి : ( తొందరగా బాలునెత్తుకొని ) అమ్మయ్యో రాక్షసి రాక్షసి ! రండు రండు ! నాయనా కృష్ణా జడిసితివా తండ్రీ ( కేకలువేయును )

( అంత నందుడు మొదలగువారువత్తురు. )

నందు : ఆహా ! ఏమిది ఆశ్చర్యముగనున్నదే నేడీ మాయరక్కసి మన వ్రేపల్లెకెటులవచ్చెను. అయ్యో ! బాలుడు జడిసినాడేమో పరికించితిరా.

యశో : ( కృష్ణునెత్తుకొని దిష్టితీయుచు ) నాయనా నాముద్దుకృష్ణా ! ఆ మాయముండనుజూచి జడిసినావా తండ్రీ.

11. కమాచిరాగం—త్రిశ్ర

ప॥ భయమువలదుతండ్రీ గో । పాలనంద ముద్దుబాల॥
అ॥ దయనటుంచి వచ్చెనౌర । దానిపాలుపాడుగాను॥

1 కనులకాటుకయు చెదరెను । కందె మోముపసిబిడ్డకు
చనువుజూపిబల్కెనెంత । జగజంతరమాయముండ ॥భ॥

2 ఎన్నడిట్టివింతనెరుగ । కున్న వా మమ్మ మాయపన్ని
వచ్చె నయ్యో దాని । కన్నుగాలు కాలిపోను ॥భ॥

3 మిడిగ్రుడ్లను వాడిగోళ్ళు । మింటికందు నొడలకాలి
నడకనెటులవచ్చె దోనె । కడుపు నేలనీడ్చుకొనుచు ॥భ॥

నందు : గోపకులారా! మనమీనాడెంతయో యదృష్ట వంతులము గనుకనే కృష్ణుని కేయాపదయు రాకుండ నాదైవము కాపాడినాడు. దీనికళేబరమిటనున్న బాలురు జడియుదురు. వెంటనే దీనిని మనము దహనము చేయుదమురండు.

( అందరు నిష్క్రమింతురు )

—♦ బలరామకృష్ణులు బాల్యక్రీడలు ♦—

యశో : ( కృష్ణుని ముద్దాడుచు ) నాయనా! ముద్దు కృష్ణా ఆటలుమరగి, తిండిసహితము తిన్నగా దినవేమిసేతురా బిడ్డా.

12. దర్బారు రాగం— ఆది.

ప॥ రారానాబాల గోపాలా । రారాసుగుణశీలాగోపాలా॥

అ॥ రారా తండ్రీరారా కృష్ణా। రారా ముద్దుకుమారా॥రా

1 మల్లెలుజాజులు మరిచేమంతుల । మాలలనొసగెద రారా

నల్లనయ్య నీముద్దులమురళీ । నాదము సేయరతండ్రీ ॥రా॥

2 కురులనుదిద్దియు చక్కముగపింఛము । కూర్చెద రారాతన

రూ పరిమళగంధముబూసియుపచ్చల స । రములవేసెద రారా॥

3 నగుమొగమున చిరునామముబెట్టెద । నాట్యముసలుపర

తండ్రీ జగతిరామకవిపాలక రారా । జాలము సేయగ మేరా॥రా

తండ్రీ కృష్ణా నీవొంటరిగామాత్ర మెచ్చటికిబోకుమా నాయనా మొన్న దుర్మార్గులు శకటాసుర, తృణావర్తులేమి

చేసినారో చూచితివాకుర్రా.

కృ : అమ్మా! నిన్నడుగకుండ నేనేలబోదునమ్మా.

యశో : మంచిది. కృష్ణా! ఒక్కసారిటు రమ్ముతండ్రీ! ముద్దుబెట్టుకొందును.

కృ : ఊ! ఊ! ఊ! ఊ! నేనురాను.(గంతులేయును)

యశో : నీకు మంచి తాయిలము బెట్టెదరమ్మ.

కృ : నాకు తాయిలమక్కర లేదు.

యశో : మరేమి కావలయును.

కృ : నేనాడుకొనుటకు బండికావలయును.

యశో : వెఱ్ఱితండ్రీ! నీకు బండియెందులకు ?

కృ : అమ్మా! ఎందులకా ?

## 18. యమునాకళ్యాణిరాగం—త్రిశ్ర

ప॥ అమ్మా బంగారుబండినాడు। కొందు జేయింపుము ॥అ॥

అ॥ సమ్ముదమున నాకోరిక। బంపుమమ్మ వెనుదీయక ॥అ॥

1 వాడవాడ లెల్లదిరిగి। దోడిబాలు రెల్లనాదు నీడవలెను వెంటరాను। నీటుగాను గోటుగాను ॥అ॥

2 నవరత్నంబులు చెక్కిన। నవ్యహర్మ్యపీఠమందు భువి పాలకు డనగనేను। పురమెల్లనునూరేగెద ॥అ॥

3 గోపకులందరు భక్తిని। గొలువ దైవమనుచునన్ను పావుల దునుమాడి లోక। పాలన జేయుదు నమ్మమ ॥అ॥

యశో : అమ్మయ్యో! నా బంగారుతండ్రీ! నీ కెంత కోరిక యున్నదిరా! మంచిదట్లనే చేయించెదను లెమ్మ.

(అని కృష్ణుని ముద్దాడును)

(బలరాముడు, గోపబాలురు—ప్రవేశము)

గోపబా : రా కిట్టయ్యా! రా ఆడుకుందాం.

కృ : నేను రాను బాబు మా అమ్మ కోపబడును.

బలరా : దూరముగా పోవద్దులెమ్మ. మనవీధిలోనే ఆడుకుందాం భయము లేదురమ్మ.

యశో : నాయనా! జాగ్రత్తగా నాడుకొనిరండు.

(పోవును)

కృ : సరే! మాఅమ్మ వెళ్ళినది వీధిలోని కరుగుదము రండు.

గోపబా : కిట్టయ్యా! యీ రేల మనమే యాట యాడుకుందాం.

కృ : ఆచెట్టుకడకుపోయి కోతికొమ్మచ్చాలాడుకుందామా?

గోపబా : అవును కిట్టయ్యా! అవును ఆయాట బాగానే ఉంటాది. అది ఆడుకుందాం. చెట్టుకడకు పదండి. (వెళ్లుదురు)

కృ : నేను దొంగినట. మీరు కర్రవిసరి చెట్లెక్కిన నేనువచ్చి మిమ్ములను ముట్టుకొందును.

గోపబా : అయ్యబాబోయి! కిట్టయ్య దొంగయితే ఆడలేముబాబు. గొప్ప గొప్ప రాక్షసులే యెగిరిపోయారు మనమెంత.

బల : మనమందరికీ నచ్చులాగునే ఆడోచ్చులెండి కృష్ణా ! కఱ్ఱ విసురుచున్నాను చూచుకో (కఱ్ఱవిసురును)

(దూరమున పాలకుండతో హేమలత ప్రవేశించును)

హేమ : (కఱ్ఱనందుకొని) అబ్బా ! ఎవరీ కఱ్ఱవిసరినది ?

కృ : ఎవరున్నారు ! మీవారే.

హేమ : మావారనగా.

కృ : మీవారే.

హేమ : దొంగ నల్లకుఱ్ఱోడా ! ఉండు మీ అమ్మతో జెప్పి నీబాజా పట్టించెద.

కృ : నేను నల్లకుఱ్ఱోణ్ని అయితే నీవు యెఱ్ఱపిల్లవు కాబోలునే. మీ బాబుతో నేనుమాత్రము చెప్పలేనను కొన్నావు గాబోలును.

హేమ : అంతకంతకు నీకు ఆగడ మెక్కువగానున్నదిలే నీవరుస లేమియు బాగున్నదికాదు.

కృ : నీవరుస అంతకన్న బాగులేదు,

హేమ : అంత కండ్లకావరమా ! కఱ్ఱవిసరినావు అది నాకెక్కడ తగిలినదో యెంతనొప్పి కలిగినదో యెరుగుదువా.

కృ : ఏమో నీకెక్కడ తగిలినదో నీకెంతనొప్పి కలిగినదో నాకెట్లు తెలియును.

హేమ : తెలియకున్న తెలియజెప్పట నాచేత కాదను కున్నావా ?

కృ : నీచేతకాని దొకటియున్నదా.

హేమ : మాటలు నేర్చిన మాయ కాడవు.

కృ : పాపము నీవేమియు నెరుంగనిగోలవు. అయినకాని మ్మాట పాడగుచున్నది. కఱ్ఱినొసగుము.

హేమ : కఱ్ఱిమాత్ర మొసగునది కాదు పొమ్మా.

కృ : కఱ్ఱినొసగకుండ కాలు కదపితివా కడవపాలు గళగ్రాహియగును. తెలియునా ?

హేమ : సరిలెమ్మా. నీసాహసముచూచెదగాక.

కృ : ఏమి ! నాసాహసము చూపించుమనెదవా ?

( కన్నుగీటి కడవ నేలద్రోసి పారిపోవును )

హేమ : ( కోపముతో ) ఓరీ ! నీకన్నుకావరము మన్నుగలియా ! వల్లోడా.

14. బారువరాగం—ఆది

మోటనల్లవాడా ! ఓమేటి దుండగీడా ! కనుగీటిపోదువోరకోతిగాడా ॥మో॥

1 గోటుజూపకింక ! నీగొప్పజూడమింక ! మాబోటిగొల్లపడుచులుండు ! చోటికెవుడు రాకు కుంక ॥మో॥

2 మొన్న చిన్నసూరి ! పరున్నతావుజేరి ! పొమన్న మానకోరిదాంగ కన్నవుమారి ! ప్రక్కనుసన్నగజేరి ! మాయలు పన్నగమీరి|మారునిచిన్నెలువన్నెలు నేర్పునజేసిపారిపోతివంట

3 వాడవాడలందు ! నీగాదువినుచునుందు !: మారాడకూరకుందురింతవాడ వెముందు ! నిలువగనీడలెబందు ! కాలముకూడెపసందు ! నందునిపోడిమి జెడియెనీదుపుట్టుక బూడిదగాను॥

4 ధరను రామకవినిబ్రోచు । దైవమనుచు విప్రవీగ । సరి యగునా మాతోడను సరసమటర నీవెంతటి । దొరబిడ్డవి కానిమ్మిక । దొమ్మదీర్ప కుందు దేనేమొ ॥మో॥

పదపద. మీఅమ్మతో జెప్పి నీపీచమడగింపకున్న నేను గొల్లదాననేగాను. ( నిష్క్రమించును )

( బలరామ కృష్ణ గోపకులు ప్రవేశింతురు )

కృ : గోపకులారా ! హేమలత మాఅమ్మతో యేమి చెప్పునో విందము. త్వరగా యింటికి పోదాముర౦డి.

( అందరు నిష్క్రమింతురు. )

( కృష్ణుడు పరుండియుండును. )

రాధ : కృష్ణా ! నాముద్దులకృష్ణా ! మేల్కొనియున్న నీ కృపావీక్షణ మొక్కసారి నాపై బరపుము.

సీ. నిరతంబు నీముద్దు చ ♦ రణారవిందముల్
గొలుచుభాగ్యము నా ♦ కుగూర్చుమయ్య
సతతంబు నీనామ సం ♦ స్మరణానంద
జీవనంబాగి ద ♦ య సేయుమయ్య
అనిశంబు నీపల్కు లా ♦ లకింపగనాకు
పరవశంబిచ్చి గా ♦ పాడుమయ్య
స్థిరముగా నీమూర్తి మరు ♦ వకుండగ నైక్య
మర్మమిచ్చియు న ♦ న్ను మనుపుమయ్య

గీ॥ స్వప్న మునైనను కృష్ణ ♦ కృష్ణాయటన్న
మంత్రిరాజమె నాలు ♦ క యంత్రిసీమ
నిలిపిధ్యానింప నెన్ని ♦ జన్మాలకైన
వర మొసంగుము నా ♦ కు దేవాదిదేవ

కృ : (నవ్వుచు) అత్తా! ఎవరిని స్తుతింపుచుంటివి?

రాధ : మోహనరంగా! నిద్రింపుచుంటివనుకొంటిని. ఎవనికీ తనువాసంగనుంటినో వానినే స్తుతింపుచుంటిని.

కృ : ఏమి వానికి పేరులేదా? నీనోటరాదా? నాతో చెప్పకూడదా? అంతరహస్యమా!

రాధ : సకలాంతర్యామివగు నీకడ నాకొక రహస్యముండునా?

15. మోహనరాగం—ఏక

ప॥ నాముద్దునందబాల । నావేణుగోపబాల ॥నా॥

అ॥ నామురళిగానలోల । నాహృదయపరిపాల ॥నా॥

1 నీలమేఘశ్యామ । నిరుపమగుణధామ పాలనసేయరా । బ్రతిమాలుచుంటిలేరా ॥నా॥

2 ఘల్లుఘల్లుమని కాళ్ళ । గజ్జెలందెలుమోగ్రియు నల్లని నాసామి । నాట్యము సేయరా ॥నా॥

3 విరజాజి మల్లెపూల । సరములొసంగ నా పరిమళ గంధము । భక్తితో బూయనా ॥నా॥

4 ధర బళ్ళరామరాజ । వరదుడవౌ నిను స్మరియింపు చున్నవాడు । మొరనాలకింపవు ॥నా॥

కృ : (రాధనుచేరదీసి) అత్తా! నీ కెంతటిమోహము.

గీ॥ పిన్నవాడను నాయె ♦ డ నన్ని తలవు
తేలగలిగెను విరిజా ♦ జి పూలమాల
తేల పరిమళగంధ ♦ మ దేలనాకు
రాధ! నీబోటికిట్టి ♦ విరాళితగునె

రాధ : అబ్బా! నీవెంత పిన్నవాడవో మనవాడనున్న గోపికలెరుంగరా. నాకడనేలదాచెదవు కృష్ణా! నీకొరకెంత తపము జేయుచుంటినోగదా !

కృ : అత్తా! ఇప్పట్టున నేను పెద్దవాడనైన నాకేమి బహుమానమిచ్చెదవు?

రాధ : ఓయీ ! నీవుకోరిన బహుమానమొసంగెద.

కృ : అయిన నీవొక్కసారి కన్నులుమూసికొనుము.

రాధ : (కన్నులుమూసికొనును)

కృ : (చాటునకేగి పెద్దవానిరూపముతో ప్రవేశించి) అత్తా ! ఇంకను కన్నులుమూసికొనియేయున్నావా ? కన్నులు విప్పి నన్నొక సారి దిలకింపుము

రాధ : (ఆశ్చర్యముతో) ఆహా ! ఏమిటి చిత్రముగా నున్నదే.

గీ॥ దివ్యమంగళమూర్తి దే ♦ దీప్యమాన
సుందరాంగుడు మాన ♦ స చోరుడౌర

బాలుడగు కృష్ణుడింత ♦ లో ప్రౌఢుడయ్యె
కనులపండువుగాగ సా ♦ క్షాత్కరించె.

కృష్ణా! మాయలమారి కృష్ణా! నీకేమిబహుమానము కావలెనో కోరుకొనుము.

కృ : నీవేమియొసంగదలచియుంటివో వానినిమ్ము.

రాధ : ఆహా! నేటికిగదా సఫలమనోరథనయితిని. మోహనాకారా! అబలనగు నేను నీకేమి బహుమాన మొసంగగలను?

కృ : బలమగునవి నీకడలేనప్పుడుకదా నీవబలవగుట.

రాధ : ఏమి వీనిచమత్కారము. కృష్ణా! బలమగునవి నాకడనున్న నీకు మరుగుపరతునా.

కృ : రాధా! నీకెంతగుట్టు అట్టిదినేజెప్పిన నీవొప్పు కొందువా?

రాధ : తప్పక యొప్పుకొందును చెప్పుము.

కృ : అయిన జెప్పెదవినుము.

గీ. బిగియగట్టినకంచు ♦ క మొగిసడల్చి
దళము పయ్యెదచాటు ♦ న దాగులాడు
స్వర్ణకలశంబులను నొం ♦ ప జాలుపూల
చెండ్లవలెనున్న నీ ♦ దు పాలిండ్లులేవె.

నాకది తప్పక నిచ్చెదవా అన్నమాట దప్పెదవా.

రాధ : అబ్బా! ఇంతదనుక నీవేమియు శృంగార మెరగనంటివే.

చంద్రి : (ప్రవేశించి) ఏమే రాధీ! నాటికెంత ప్రొద్దె క్కిందే మందలో పిల్లోనసత్తాడా బతుకు కాడా? ఈనల్లోముతో నీకు సరసాలేంటే ఉండు నిన్నిగదిలోబెట్టి తాళమేసి కుర్రోడ్ని సూపించి నీగుండెలుతీత్తా.

( గదిలో పెట్టి తాళము వేసి మందకుపోవును )

రాధ : (ఏడ్చుచు) హా మోహనరంగా! ముద్దుకృష్ణా నిన్ను బాసి యెట్లు తాళియుందును.

16 హిం తోడిరాగం—తిశ్ర.

ప॥ తాళజాలరా నే ॥తా॥

అ॥ కూళతనము చేతచంద్రి । తాళము బిగియించెగదికి ॥తా

1 మోవిమోవిజేర్చి తాళి । ముద్దుబెట్టుకోరాదా నీవిజార గిలిగింతల । నేర్పుజూపి బోరాదా ॥తా॥

2 కరయుగంబుజేర్చి బిగ్గ । కౌగలించుకోరాదా మురళి మోగియ నాట్యమాడి । మోహమెలర్పగరాదా ॥తా॥

3 క్రమముగ చౌశీతిబంధ । నములనేలుకోరాదా సుమశరు క్రీడలదేల్చియు । సుక్రి జేయుగరాదా ॥తా॥

4 కోమలమగు నీమెడసుమ । ధామము నాకిడరాదా రామరాజ వరదనన్ను । రక్షణ సేయుగరాదా ॥తా॥

అక్కటా! నాకేది తెరవు. నామోహనా కారుదివ్యమంగళ రూపసందర్శనభాగ్యమింక నాకెట్లులభించును? కృష్ణా! ప్రేమాస్పదమగు నీమూర్తి నాడెంతదూరమైనవి రంగారంగా

చ. కలకలనవ్వు నీనగుమొగంబొకమారిటు జూపకుండినన్
తలపునవచ్చి నాహృదయ-తాపమడంప కుపేక్ష జేసినన్
బలితపు గబ్బిగుబ్బలను బట్టియు వాతెరగ్రోలకుండినన్
నిలువదునాకు జీవితము నిక్కముపల్కెద నందనందనా.

కృ : (లోనికిప్రవేశించి) రాధా! వలదువలదు నాకొరకై నీవట్టిసాహస మొనరింపకుము.

రాధ : (కృష్ణుని కౌగిలించుకొని) హా నాచిన్నికృష్ణా నావెన్నదొంగా! దిక్కుమాలిన రాధ నుద్ధరింప వేంచేసితివా.

కృ : రాధా! నామూలమున పాపము నీవు నిష్కారణ మంధకూపమున బడుచున్నావుగదా! స్నేహాలతాబంధము నెంత మోహసాగరమున ముంచివైచుచున్నది. కానిమ్ము. నీ మనోప్సిత మెరింగింపుము, నేదీర్చెద.

రాధ : కృష్ణా! నిరంతరము నీపదధ్యానమ్మొకటి దక్క నాకు వేరొండు వరమువలదు.

17. నవరోజురాగం — తిశ్ర

ప॥ ఎంతధన్యనో । నిన్నెపుడు గొలువ ॥నె॥

అ॥ స్వాంతము నీకర్పించియు । సంసారముపైరోసితి ॥నె॥

1 కత్తిమీద సాముచంద్రది । కట్టుకున్న వాడుకులము పెత్తనదారుడు నాకిక । భీతినడపనీవెదిక్కు. ॥ఎం॥

2 నిదురహార మెరుగకుండ నిన్నే సేవింపుచుంటి సదయ హృదయ నన్నేక్రియ । సాకువాడవో తెలియదు ॥ఎం॥

3 మందనుండి వచ్చునింక మాయముండ వేళయయ్యె సుం
దరాంగ మనలనిందు జూచి మండిపడకయున్నె ॥ఎం॥

4. రామరాజ వరదభక్తు-రాలిభార మెల్లనీదె కోమలదేహా
ముద్దులగోపబాల గానలోల ॥ఎం॥

( గొల్లచంగు చంద్రి—ప్రవేశము )

చంద్రి : ( వినుటనభినయించి ) నూసేవురా కుర్రోడా
గదిలోసందడి నేనెంతసెప్పినా నమ్మవుకదా.

చందు : అచ్చి ఊరుకోవే బేగేతలుపుతాళంతియ్యవే
దీనితస్సాగొయ్య ! తలభళ్ళుమనిపిత్తా.

చంద్రి : మాయముండా రాధీ ! ఇక కెక్కడికెళతావే

రాధ : ( ఆలకించి భయముతో కృష్ణుని పరుండబెట్టి
ముసుగిడును )

చంద్రి : ( తాళముదీసి ) గడుసుముండా ఏడే! ఆణ్ణె
క్కడెట్టేవే.

రాధ : అత్తా ! ఎవరిని ?

చందు : ( కర్రపై కెత్తి ) ఓసీ నీమొగిణ్ణి నూపెట్టువే.

18. వసంతరాగం—ఆది

ప॥ తప్పేలసేత్తివే రాధీ । నీవు ॥త॥

అ॥ సెప్పకూరకుంటె బుర్ర । సితక మొడిసి నురివేత్త ॥త॥

1 నిప్పంటిదానివని ఎప్పుడింటకాయలేదు । పప్పుడకదింకమాట

కొప్పుకో | నిజము సెప్పుకో | కూంతతప్పుకొన నూత్తివా | సెప్పుదెబ్బలవుతాయి ||త||

2 దొంగ మొగిణ్ని మరిగొల్ల | సంగ తెరగకున్నావు గంగ గలిపినావు కులము | కర్రిడిసి పెట్టు పైకి నంగనాసి లాగుంటె లొంగననుకున్నా దేమొ ||త||

3 ఎక్కడెట్టినావువాణ్ని | కుక్కలకొడు కేడిసూవు పక్కలిరగ మొడిసితన్ని | పారదోలకున్న సాలసిక్కులొను కావు రాలు | సెడగొట్టడె వల్లొడిక ||త||

4 రామకవిని దేవుడంట | రాలుగాయికొంపలెల్ల పాము లోడి లాగతిరిగి | పాటలాటలాడు పంగనామమగ్గి పెట్టకున్న నన్ను చందుడనబోకుడు ||త||

ఏమే నిజంగా సెప్పుతావా సెప్పవా? (కొట్టబోవును)

చంద్రి : (అడ్డగించి) అయ్యో అయ్యో కుర్రోడా సందో! ఊరుకో ఊరుకోరా బాబు (కర్రపట్టుకొనును)

రాధ : అక్కటా పరాత్పరా నాకి దేటికివచ్చె.

(ఏడ్చును)

చంద్రి : ఓసీ మాయరాధీ! ఆ మంచముమీద కదలుచున్నవాడెవడే ఇంకెందులకుదాత్తావే కుర్రోడి కంట బడ్డాడిక తప్పొచ్చిందని కాళ్ళమీదపడవే గడ్డముండా.

రాధ : అత్తా! నాయందేమియు దోషములేదు.

చందు : అబ్బా! ఇంకా దోసంగీసం అంటాదేంటే. అమ్మా! అణ్ని ముసుగొత్తిగించు నాతమాసా సూపిత్తా.

చంద్రి : ఇఁరోడాసందూ! తొందరపడకురా. ఓపిక సెయ్యరా (ముసుగుదీయు పిల్లిపిల్ల కానుపించుచు అందరు సివ్వెరపడుదురు)

రాధ : హా నా ముద్దుకృష్ణా! నామోహనాకారా నాకు రానున్నయాపద నెంతలో మార్చివైచితివి.

చందు : ఏంటీసిత్రం మందలో మామునల్ది సెప్పినవి మా రాధిమీద కిట్టక బాదినబాదుల్లాగున్నాయి. పాపం నిప్పంటిదాన్ని యేలా అనేశేనో? అందుకే నన్ను సవట సందూ అని మాబాబు కేకేసేవోడు. (ముసలిదానినిజూచి) ముసలిముండా మేము సక్కగావుంటే మాజోడు సూడలేక మమ్మిడదీద్దామని టక్కరిపన్నేవా? ఉండు నీమాటెంకిటూనా! రాధీ! తప్పొచ్చింది కాయివే? మంద సెదిరిపోతాది నేవెల్తా.

రాధ : (పిల్లికి పాలుబోయును)

చంద్రి : అబ్బ! దీనికడుపుగాల దీనోద్దేదో మంత్రాలు న్నాయి గాబోసు దేముడా! దీనిజోలికిపోకూడదు.

(అనిపోవును)

రాధ : మార్జాలవేషధారీ! లోకనాటకసూత్రధారివన నీకే జెల్లునుగదా.

గీ. పాలుద్రావింపుచున్న ♦ గోపాలబాల
కనులకానంద భరితి ♦ మై గానుపింతు
వౌర గోరంతదీరదు ♦ నీ ఋణంబు
జాలమికనేల నరుగు మార్జాలవేష.

( రాధ పిల్లనిముద్దాడుచు నిష్క్రమించును.)

[ గోపికలు యశోదతో కృష్ణుని దుడుకుచేతన చెప్పుట ]

మల్లిక : అమ్మా యశోదమ్మా! వినావమ్మా నీచిన్నవాని దుండగములు.

యశో : మల్లికా! మావాడేమి దుండగమొనరించెను.

మల్లిక 19. ధన్యాసిరాగం—ఆదితాళం

ప॥ విన్నవింతునమ్మా । నీచిన్నికృష్ణు దుండగములు ॥వి॥

అ॥ కన్నవారలూరకున్న । కాపురములు సేయలేము ॥వి॥

1 మొన్నరాత్రితొలిజామున । వెన్నలలో మాబిడ్డ పరు న్నసందుదెలసివచ్చెనే । మైమరచియున్న కన్నె బిగ్గకౌగలిం చెనే మేల్కొలిపి మొక్కెనే । యింకేమనందు । నెప్నజేయ వలెనోదాని । నన్నిజేసి దొడ్డిదారి సన్నసన్నబోయె చెప్ప కొన్నసిగ్గుగాదె తల్లి ॥వి॥

2 ఉట్టిమీంద దాచుకొన్న । చట్టిలోని పాలుపెరుగు పొట్ట నిండ గ్రోలుచుండనే । రేయెల్లకాచే । పట్టబోవ దొరకడాయె నేమావెనుకనుండి । కొట్టిపారిపోవజూచునే । నిజమమ్మతాలి బొట్టుతోడు మేలమాడనే । మమ్మేదినంబు । రట్టుజేసి పోవు నెంత । రాలుగాయి నీసుతుండు । చుట్టుపట్ల వారినడిగిజూడు మమ్మదండమమ్మ ॥వి॥

3 ఏమిసేయు దానవమ్మ । రామరామ యెన్నడిట్టి । బాము లెరిగియున్న దాననే।కనులారగాంచ నోములిట్లు పండియుండునే

నిర్భాగ్యురాల । నేమితప్పుజేసియుంటినే। పగబూనె త్రాచుబా
ము మమ్మ నిలువవచ్చునే । పాపిష్టిదైవ । మేమిచేయదలచి
నాడో రామరాజ వరదుడింత । తామసమూనిన మేమిక ।
తాళియుండజాలమమ్మ ॥వి॥

యశో : అయ్యో! ముక్కుపచ్చలారని వానికేనా
యింత దుండగము. తరువాత తరువాత.

లలిత : అమ్మా! ఏమని చెప్పగలము నలువురిలో కడు
సిగ్గగుచున్నదికదా.

20. జంఝూ రాగం — చతురశ్ర

ప॥ ఉండలేమమ్మా । నీకొడుకుముందు ॥ఉ॥

అ॥ మిండకానినెట్లుగంటివే । శతబండమొండిబల్దుండగీడు

1 వాడకున్న గొల్లపడుచులందరి । గోడుచెరచుచున్న వా
డ్రవేలెడుగాని కొంపలార్చుచుండెను । పాడుఘుట్ట వీడేలబుట్టె

2 మందనుండి తిరిగివచ్చు మమ్ముల । నెందుజూచినాడో
వరుగునసుందరాంగులార పాలుకావలె జూపుడనుచు చనులం
దుకొనియె ॥ను॥

వాసం 3 పొన్ననీడనన్ను జూచిముద్దులగున్న వనుచుబిగ్గకౌగిలిం
చియు।జన్నులొడిసిపట్టిమోవిగరచియు చాలసిగ్గుగావించిపోయె

వృష్ప 4 అత్తచాటుదానవేమెరుంగనుకొత్తకాపురంబటన్న
మానకచిత్తకార్తికుక్కవలెనుపైబడి । జేసెనేమొచిత్రంబుతల్లి

చంప-5 రామరాజవరదుడనుచునెరిగియు । రాలుగాయినేమితిట్టి

పోయము । భామనీదు మొగముజూడ బోమిక । పాతిపెడుదు మైనగాని ॥ఉం॥

యశో : గోపికలారా ! నోరెరుంగని పసివానియెడ మీరింత కాఠిన్యము వహింప న్యాయముకాదు. వాడేమి తప్పొనరించినను తప్పక నేదండించెద. కృష్ణా ! కృష్ణా ! ఒకసారిటురా. ( పిలచును )

కృ : ( నవ్వుతూ ) అమ్మా ! ఎందులకుబిలచితివి.

యశో : ఏమిరాబిడ్డా ! నీకీ దుండగమేలరా !

21. దైలాను మాండురాగం—తిశ్ర

ప॥ అల్లరిపనులేలనీకు । నల్లనయ్య నిజముదెల్పు ॥ను॥

అ॥ పిల్లవాడ వనగనింత । పెద్దరికంబేలగల్గె ॥న॥

1 గొల్లపడుచులిండ్లకేగి । గోడుజెరచుచుంటివనుచు మల్లిక నాతోబల్కెను । మర్యాదటరా కురాళ్రి ॥అ॥

కృ : అమ్మ నామాటవినుము । నమ్మబోకుపీరిమాట ॥న॥

గుమ్మడనగా జడియువాడ । గొల్లలిండ్లకెట్లేగితి ॥న॥

1 బంతిపోయెనిమ్మన చను । బంతులిపిగో గైకొనుమని చెంతజేరి వాసంతిక ॥ చెక్కిళ్ళను ముద్దాడెను ॥అ॥

వాసం : అయ్యో అయ్యో ! ఎంతపరాధము ఎంత మాయదారితనము.

యశో–2 వెన్నమీగడలు జుర్రియు । నిన్నరాత్రి పువ్వువేణి కన్నుమూసి యేమేమో । గావించియు బోతివంట ॥అ॥

(కొంతసేపాడినపిమ్మట కృష్ణుడు బంతిని మడుగులోనికి విసురును)

గోప : అయ్యో! కిట్టయ్యా! బంతి మడుగులోని కిసిరేసేవు ఏలాగా డుకోటం

కృ : గోపకులారా! నేను పోయి గొనితెచ్చెదనుండు.

గోప : అయ్యబాబోయి కిట్టయ్యా! వద్దుబాబు! మీ అమ్మా మడుగుదగ్గర కెళ్ళొద్దందికాదామరి. ఆమడుగులో పెద్దపాముంది నిన్ను మింగేత్తాదిబాబు ఎల్లొద్దుబాబు.

(పట్టుకొందురు.)

కృ : గోపకులారా! నాకేమియు భయములేదుకాని మా తల్లితో మాత్ర మీ సంగతి దెల్పకుడు.

(పరుగునబోయి మడుగులో దూకును)

గోప : ఓరి రండిబాబు ఆళ్ళమ్మతో సెప్పకుండే మన మీందకొత్తదేమో పదండి సెప్పొద్దాం (బాలురుపోయిజెప్ప) నందయశోద మొదలగువారు విలపించుచూ ప్రవేశింతురు.)

యశో : (ఏడ్చుచూ) హా నాముద్దులకృష్ణా నాబంగారుతండ్రీ! నీవామాయమడుగులో నెందుకుదూకితివిరాబిడ్డా.

23 జిల్లారాగం — చతురశ్ర

ప॥ నన్నుగన్నతండ్రి రారా | నాముద్దుకృష్ణయ్య ॥న॥
అ॥ నినుబాసి క్షణమైన | నిలువంగనోపను ॥న॥

1 వెనుకముందుజూడబోవు గోవుల| వెంబడింత మానుమన్న
మానవు—తనయనీకుదుండగంబు తగునా| దైవమేమి చేయద
లచియుండెనో ॥న॥

2. భ్రమసిమాయ బంతికొరకు మడుగున | పామునోట జిక్క
కొనగచొరవగ|దుమికినాడ వేమిసేతు నెవ్వరి | తోడజెప్ప

కొందు నా ముద్దుకొడకా ॥స॥
3. వెన్న బెట్టుమనుచు మాటిమాటికి । చిన్నినోట పల్కరించు వాడవు।కన్నతండ్రి నెవ్వరిజూచుకొందును । గర్భశోక మెటుల నాపుకొందును ॥స॥

నందు : హా తండ్రీ! ముక్కుపచ్చలారని సిన్నాపన్నగ మేమిజేసెనోగదా! నిన్నది మ్రింగునపుడు మాకై నీవెంత విలపించితివోగదా నాయనా! కండ్లారగాంచుచు నిన్ను పన్నగమున కప్పగించుచున్నాముగదా ముద్దుబిడ్డా (దుఃఖించును)

గోప : నందేశోదల్లారా! మనకిట్టయ్య కేమీ పరవాలేదు. మొన్నడివంటికొంటే ఒక్కగుక్కలో మింగేశాడు. అలాంటోడి కిదిలెక్కా.

నందు : యశో : హా తండ్రీ। నీకెంతసాహస మెంత సాహసము. గోపకులారా! మనమందరం మడుగుదగ్గర కేగి యేమి జరుగుచున్నదో చూతమురండు.

గోప : అవును. పదండిపదండి (అందరునిష్క్రమింతురు)

[ కాళింగుడు, కృష్ణుడు—ప్రవేశము ]

కాళిం : ( కోపముతో ) దురాత్మా! ఎవ్వడవురా నీవు.

4. దైలాగు వసంతరాగం—త్రిశ

ప॥ ఎవ్వడ వోరోరినీ! వెందుల కిటువచ్చినావు ॥ఎ॥
అ॥ నవ్వులాటగాదునీదు। కొవ్వుదీసి మదమడంతు ॥నె॥
1. హరిహర బ్రహ్మదులైన । జరికిరారు నాకువెరచీ
చొరవతోడ వేమమడుగు।జొచ్చినావు జచ్చినావు ॥ఎ॥
కృ—ప॥ యదుకుల వంశజుండనురా నీ।మదమడంపవచ్చితిరా॥
అ॥ గదముచుంటి వింక నీదు।కనులపొగరు దీయువాడ ॥య॥

1. సాగవింక నీయాటలు సాష్టాంగము జేయుమింక
భోగివయ్యు కలకాలముపుణ్యపాప మెరుగలేవు ॥య॥
కాళి : చేతజిక్కినావు కారుకూతలేల బల్కెదీవు
నీతిజెప్పరాక మోరి । లోతుదెలిసి మాట్లాడుము ॥వ॥
కృ : వేలుగదుప లేవురవి । విషము నేడు గ్రక్కించెద
బాలకుండ ననుచు నన్ను । పరిహసింప బోకు క్రూర ॥య॥
కాళి : వీరుడనని తలపోసెదు । వీరవీగు చుంటివీవు
మారణజేసెద నంఁడుము । మాటలేల గోపాలా ॥వ॥
( కృష్ణుడు కాళీయునిగుద్ది నాలుకలాగి రక్తముగ్రక్కించును )
కాళి : దేవాదిదేవా ! మాంపాహి మాంపాహి నిన్ను సామాన్యునిగా దలంచితిని. నన్ను రక్షింపుము (నమస్కరించును)
కృ : ఓయీ ! నిన్ను రక్షించితిని నీవన్నివిధముల ధన్యుడవు.
కాళీయునిభార్యలు : ( హారతి పళ్లెరముతో )

25. భూపాలరాగం—ఆదితాళం

ప॥ జోహారుయదునందనగావుము। జోహారునీకిదె గైకొను మా
అ॥ మోహాదిహారిషడ్వర్గభంస । మొక్కెపరమానందనందనా
1. తామసబూనియు భూపతినీయెడ । తప్పొనరించెను మముక్షమియింపుము। కోమలమగునీ మృదుపదయుగమును। కోరియు నిరతము పూజలుజేతుము ॥జో॥
2. పరమాత్ముడవునచరాచరముల। పరిపాలించెదుధర్మదేవతవు దురితంబులనెడబాపియుదుర్గతి దొలగించియు వరమిచ్చిబ్రోవుక్రి
3. రామరాజకవిపాల మమ్ముల । రక్షింపగ నీదెసుమిభారము యమితమొసగియు సాకుముబ్రేముడి । కైవల్యవాస కేలు మోడ్తుమిక ॥జో॥

కృ : కాంతలారా! మీకు శుభంబుగాక! మీపతితో మీరీతావునుండి వేరొకచోట కరుగుడు.

కాళి : దేవా! నీయాజ్ఞానుసారముగా నట్లె పోదుము మాకు సెలవొసంగుము. ( నిష్క్రమింతురు. )

[ కృష్ణుడు బయటికివచ్చును. ]

నందయశో : ( కృష్ణుని కౌగలించుకొని ) అన్నా నా చిన్నకృష్ణా! నిన్ను మరల మాకన్నులతో జూతుమనుకొనలేదు రాబిడ్డా! నీకింతసాహసము తగునటరా తండ్రీ.

కృ : తలిదండ్రులారా! నాకేమియు భయములేదు.

గోప : ఒరే! మనకిట్లయ్యె యీలాంటిపనులేచేత్తావు ఇక్కడుండకూడదు పదండిరా బాబు.

( అందరు నిష్క్రమింతురు. )

—* గోపికావస్త్రాపహరణము *—

తరళ : చంపకమాలా! మనము గోపాలకృష్ణునికొరకు గౌరికిజేయు పూజలీనాటితో సఫలీకృత ముగునుగదా!

చంప : తరళా! నేటితో సంపూర్తి కావచ్చును.

మనో : అక్కలారా! మనచీరెలుగాన్పింపకున్న వేమి.

మంజ : చూడు చూడు మరెవరైన తస్కరించిరేమో.

సారంగి : ఒకవేళ తస్కరించినను పరులెవ్వరిందుల రారు. మన దొంగకృష్ణుడే అయియుండును.

మనోరమ : (పరికించి) అమ్మయ్యో! అల్లదుగో పొన్న శాఖలనడుమ నల్లదొంగ మనల దిలకింపుచునే యున్నాడు.

అందరు : ( కేలుమోడ్చి ) కృష్ణాకృష్ణా! నీవిట్టి మాయలమారివని యెరుంగనైతిమికదా.

### 26. దైలాగు దేవగాంధారిరాగం—ఏకతాళం

తరళ-ప॥ నల్లగొల్లపిల్లవాడా। అల్లరిమేటుమాయకాడా ॥స॥
అ॥ చెల్లునయ్య మావలువలు। కొల్లగొట్టన్యాయమయ్య ॥స॥
కృ-ప॥ కల్లమాట లాడనేల। కానిపోని వాదమేల
అ॥ గొల్లభామలారమీరు। కోకలేల కొల్లగొందు ॥స॥
చంప-మందెమేల మాడబోకు। నందవేణు గోపబాల
వందనంబు జేతుమయ్య। వంచనము జేయకయ్య ॥స॥
కృ-సుందరాంగులారమీరు। సందియంబు నొందిమదిని
గుందవేల జూచుకొందు। కొలనవీడి బైకిరండు ॥స॥
మనో-మాయమాటలాడకుర। మర్మముగొన జూడకుర
తోయము వెడలంగమనుట। తోయజాక్ష తగునటీరా ॥స॥
కృ-చిన్నికృష్ణు డెరుగనట్టి। చిత్రమేమి వేగుగాద
కన్నెలార మీరందరు। కలిపినాడు దరికిరండు ॥స॥
సార-కాలయాపనంబుచేయ। వీలుగాదు రారసామి
జాలమేల మాదుకోర్కె। పాలనజేసియుగావుమున
కృ-చేతులెత్తి మ్రొక్కుడింక। చీరలిచ్చి పంపువాడ
ఖ్యాతిమీర రామకవిని। గాంచుదైవ మనుచునమ్మి ॥క॥

మంజ : కృష్ణా! నిరంతరము నీ పదధ్యాన్న మొనర్చు మమ్ములనిట్లు గాడుపరచవచ్చునా? దయయుంచి మా చీరలిమ్ము నీకివే పదివేలవందనములు. (అందరు నమస్కరింతురు)

కృ : (చీరలిచ్చి) కాంతలారా! మీయభిమతంబే నెరింగితి తప్పక మీమనోభీష్టములను దీర్తును మీరింక నిండ్లకరుగుడు.

గోపి : దేవా మహాప్రసాదము (అందరునిష్క్రమింతురు)

## —* గోవర్ధనోద్ధారణము *—

కృ : తండ్రీ! నేజెప్పునది సాంతముగా నాకర్ణింపుము.

గీ. వలదు మనకింద్రయాగంబు ఫలములేదు
సస్యములబెంచి కసవిచ్చి సాకునాల
మందలను వృక్షజాతుల మనుపుచుండు
గాన గిరియాగ మొనరింప బూనుడయ్య.

నందు : తండ్రీ ! నీ యిష్టము వచ్చినట్లు జేయింపుము.

కృ : గొల్లలారా ! మనకు వలయుపదార్థములను సిద్ధ పర్చుకొని, గిరివద్దకరుగుదము బయలుదేరుడు.

గొల్లలు : కిట్టయ్యా ! అలాగే వత్తాము పదండి.

( అందరు గిరికి ప్రదక్షిణము జేసి ఫలహారములుంతురు )

గో : ఒరే మనకిట్టయ్యన్నట్టు పలారాలు కొండారగిం చేసింది సూడండ్రో. ఎంతసిత్రంగా ఉందో.

నందు : మనము చాల యదృష్టవంతులము.

[ అంతలో రాళ్ళవాన కురియును. ]

గో : అయ్యోబాబోయి. యిదేంటి రాళ్ళడుతున్నాయి ఓరెసురుతుండారో సూడండ్రా బాబు.

కృ : గొల్లలారా ! మీకేమియు భయమువలదు. ఇదంతయు నింద్రునిమాయ కొంతసేపటికి దియ్యేమాను నోపికపట్టుడు.

గో : ఏ వోపిక సెయ్యంబాబు కిట్టయ్యా సత్తున్నాం బాబు.

కాఫీరాగం—త్రిశ

ప॥ పానముండ బోదుబాబు । బండరాళ్ళ దెబ్బలకు ॥పా॥

అ॥ తానమొదిలి పెట్టినాము । దవడలెగురు తున్నాయి ॥పా॥

1. పంతమాడి గొప్పోరితో । బతకలేము నిముషముబాబు
కూంతదాని కింతలోనె । గోలదెచ్చుకున్నాము ॥పా॥
2. కళ్ళనపడకుండె య్రెరి । గోళ్ళొళ్ళము తెలివిలేదు
రాళ్ళవాన కురిపింపకు । రక్షించుము తప్పుగాసి
3. దారితెన్ను లేదుబాబు।పారిపోదమన్న మాకు
నేరమొచ్చినాదిగావు । నీకు దండ మెడతాము ॥పా॥

కృ : గొల్లలారా మీ రెంతమాత్రము వెరువకుడు.

గీ. గోటమీటియు దిరినెత్తి గొల్లలార
భయముదీర్చెద గనుడునా ప్రజ్ఞనింక
మీరు గిరిక్రింద స్వేచ్ఛగా మెలగవచ్చు
చేయునడిలేక నింద్రుడే సిగ్గుపడును.

( పర్వతము వ్రేలితో పైకెత్తును అందరుగిరిక్రిందనుందురు )

గొల్లలు 28 కామవర్ధనిరాగం—ఏకతాళం

ప॥ కిట్టయ్యబాబు । ఓ కిట్టయ్యబాబు మా
అ॥ కట్టాలు బాపుమయ్య । కిట్టయ్యబాబు ॥కి॥
1 కొండమీదబడిపోతెకిట్టయ్యబాబు మాగుండెలడలిసత్తాము
2సన్న సన్న వదలకయ్యకిట్టయ్యబాబు। మాకున్న పానమూడిపోను
3 కొంకిక్రలా నేముకిట్టయ్యబాబు। మాజంకుదీరకున్నాదయ్యకి
4 రామకవికి దేవుడవుకిట్టయ్యబాబు। మాబాధ లెల్లదీర్చుమయ్య

దేవేంద్రుడు : (ప్రవేశించి) కృష్ణా! పరాత్పరా! నిన్ను దెలియక పరాధమొనర్చితి రక్షింపుము.

కృ : దేవేంద్రా ! నీకు శుభమగుగాక ! నీవుమాత్రమీ గొల్లలుందు తావులవర్షించిచక్కగ ఫలించునట్లు చేయుము.

దేవేం : చిత్తము. ( నిష్క్రమించును )

గో : బాబూ కిట్టయ్యా! పీవు సూరు దేవుడులా గుండ మట్టి మాకొచ్చే కట్టాలన్ని తుడిసేత్తున్నావు నిన్నె రోజూ దీప మెట్టి మొక్కుకుంటాం బాబు (అందరు నమస్కరింతురు)

కృ : గొల్లలారా! మీరు కడుధన్యాత్ములైతిరి. మీ రొనరించు సకలకార్యములు నిర్విఘ్నంగా జరుగును. మన మింక పురమున కరుగుదమురండు (అందరు నిష్క్రమింతురు)

—* కంసవధ *—

బల : కృ : అక్రూరా! మా తలిదండ్రులు క్షేమముగా నున్నారా ?

అక్రూ : నాయనలారా! బలరామ కృష్ణులారా! ఏమి క్షేమమని నా నోట మనవిసేయగలను ?

సీ. ముప్పొద్దు కన్నీరు మున్నీరుగాజార
వాపోవు నెమ్మోము వాడియుండ
సరస రసాన్నముల్ కరువౌట మస్కించి
ప్రార్థించు హీనస్వరంబుతోడ
హంసతూలికశయ్య నలరారు మృదుమేను
ధూళిధూసరియయ్యె దూగులాడ
పట్టుదు కూలముల్ గట్టియానందించు
దనమూరి మలిన వస్త్రంబుతోడ

గీ. దైవసములైన సుతులుండి దేవకమ్మ
భర్తతో క్రూరశిక్షకు బాలువడియు
చెరవిముక్తికి నేదియు తెరవులేక
బ్రదుకుచున్నది జీవచ్ఛవంబు పగిది.

కృ : అక్కటా! ఎంతకష్ట మెంతకష్టము అక్రూరా దుర్మార్గుడగు కంసు డెందులకై నన్నిటకు పుత్తెంచెను.

తరళ—ప॥ నల్లగొల్లపిల్లవాడా । అల్లరియిటుమాయకాడా॥న॥
అ॥ చెల్లునయ్యమాఫలువలు । కొల్లగొట్టన్యాయమయ్య ॥న॥
కృ : ప॥ కల్లమాటలాడనేల । కానిపోని వాదమేల
అ॥ గొల్లభామలారమీరు । కోకలేలకొల్లగొందు ॥క॥
చంప : మందెమేల మాడబోకు । నందవేణుగోపబాల వంద
నంబు జేతుమయ్య । వంచనము జేయకయ్య ॥న॥
కృ : సుందరాంగులార మీరు । సందియంబు నొందిమదిని
గుందనేల జూచుకొందు । కొలనువీడి పైకిరండు ॥క॥
మనో : మాయమాటలాడకురా । మర్మముగొనజూడకుర తో
యము వెడలంగమనుట । తోయజాక్ష తగునటరా ॥న॥
కృ : చిన్నికృష్ణుడెరుగనట్టి । చిత్రమేదిలేదుగాన కన్నెలార
మీరందరు కలిసినాడు దరికిరండు ॥క॥
సారం : కాలయాపనంబుసేయు । వీలుగాదు రారసామి జాల
మేల మాదుకోర్కె । పాలనజేసియుగావుము ॥న॥
కృ : చేతులెత్తి మ్రొక్కుడింక । చీరెలిచ్చిపంపువాడ ఖ్యాతి
మీర రామకవిని । గాచుదైవ మనుచునమ్మ ॥న॥

మంజ : కృష్ణా! నిరంతరము నీ పదధ్యానమ్ము నొనర్చు మమ్ముల నిట్లు గాడుపరుపవచ్చునా? దయయుంచి మా చీరెలిమ్ము. నీకివే పదివేల వందనములు. (అందరు నమస్కరింతురు)

కృ : (చీరెలిచ్చి) కాంతలారా! మీ యభిమతమునే నెరిగితి. తప్పక మీమనోభీష్టములను దీర్తును. మీరిండ్లకరుగుడు.

గోపి : దేవా ! మహాప్రసాదము (అం॥నిష్క్ర)మింతురు

—* గోవర్ధనోద్ధారణము *—

కృ : తండ్రీ ! నేజెప్పినది సాంతముగా నాకర్ణింపుము.

గీ. వలదు మనకింద్రయాగంబు ఫలములేదు
సస్యముల బెంచి కసవిచ్చి సాకునాల
మందలను వృక్షజాతుల మన్నుచుండు
గాన గిరియాగ మొనరింప బూనుడయ్య

నందు : తండ్రీ ! నీయిష్టమువచ్చినట్లు జేయింపుము.

కృ : గొల్లలారా ! మనకు వలయుపదార్థములను సిద్ధపర్చుకొని గిరివద్దకరుగుదము బయలుదేరుడు.

గొల్లలు : కిట్టయ్యా ! అలాగేవత్తాము పదండి.

( అందరు గిరికి ప్రదక్షిణము జేసి ఫలహారము లుంతురు )

గొ : ఒరే మనకిట్టయ్యన్నట్లు పలారాలు కొండారగించేసింది సూడండ్రో. ఎంతసిత్రంగావుందో.

నందు : మనము చాలయదృష్టవంతులము.

( అంతలో రాళ్ళవాన కురియును )

గొ : అయ్యబాబోయి ! యిదేంటి రాళ్ళడుతున్నాయి ఓరిసురుతుండారో సూడండ్రా బాబు.

కృ : గొల్లలారా ! మీకేమియు భయమువలదు. ఇదంతయు నింద్రునిమాయ కొంతసేపటికదియే మానునోపికపట్టుడు.

గొ : ఏమోపికసెయ్యంబాబుకిట్టయ్యాసత్తున్నాంబాబు

27. కాఫీరాగం—మిశ్ర

ప॥ పానముండ బోదుబాబు । బండరాళ్ళ దెబ్బలకు ॥పా॥

అ॥ తానమొదిలి పెట్టినాము । దవడ లెగురుసున్నాయి॥

1 పంతమాడి గొప్పోరితో । బతకలేము నిజముబాబు

కూంతదాని కింతలోనె కోలదెచ్చుకున్నాము ॥పా॥

2 కళ్ళనపడకుండా యెర్రి । గొల్లొళ్ళము తెలివిలేదు రాళ్ళ

వాన కురియింపకు । రచ్చించుము తప్పుగాసి ॥పా॥

3 దారితెన్ను లేవెబాబు । పారిపోదమన్నమాకు నేరమొ

చ్చి మాదిగావు । నీకుదండ మెడతాము ॥పా॥

కృ : గొల్లలారా ! మీరెంతమాత్రము వెరువకుడు.

గీ. గోటమీటియు గిరినెత్తి గొల్లలార
భయముదీర్చెద గనుడు నాప్రజ్ఞనింక
మీరుగిరిక్రింద స్వేచ్ఛగా మెలగవచ్చు
చేయునదిలేక నింద్రుడే సిగ్గుపడును.

( పర్వతము వ్రేలిపైకెత్తుట. అందరు క్రిందనుందురు )

గొల్లలు 28 కామవర్ధనిరాగం—ఏకతాళం

ప॥ కిట్టయ్యబాబు । ఓకిట్టయ్యబాబు మా

అ॥ కట్టాలుబాపుమయ్య । కిట్టయ్యబాబు ॥కి॥

1 కొండమీదబడిపోతె కిట్టయ్యబాబుమాగుండెలడలిసత్తాము॥

2 సన్నసన్నవదలకయ్యకిట్టయ్యబాబు। మాకున్నపానమూడిపో

3 కొంకికర్రలా నేమికిట్టయ్య బాబు । మాజంకుదీరకున్నదయ్యాదీ
4 రామకవికి దేవుడవు కిట్టయ్య బాబు।మా బాదలెల్ల తీర్చుమయ్యా

దేవేంద్రుడు : (ప్రవేశించి) కృష్ణా ! పరాత్పరా ! నిన్ను దెలియక పరాద మొనర్చితి రక్షింపుము

కృ : దేవేంద్రా ! నీకు శుభమగుగాక ! నీవు మాత్రమీ గొల్లమందు తావులవర్షించి చక్కగ ఫలించునట్లు చేయుము.

దేవే : చిత్తము. (నిష్క్రమించును)

గొ : బాబు కిట్టయ్యా ! నీవు మాకు దేవుడులాగుండ మట్టి మాకొచ్చి కట్టాలన్నీ తుడిచేస్తున్నావు నినేరోజూ దీప మెట్టి మొక్కుకుంటాం బాబు. (అందరు నమస్కరింతురు)

కృ : గొల్లలారా ! మీరు కడుధన్యాత్ములై తిరి. మీ రొనరించు సకలకార్యములు నిర్విఘ్నముగా జరుగును. మన మింక పురమున కరుగుదమురండు. (అందరునిష్క్రమింతురు)

—◆ కంస కథ ◆—

బల॥కృ : అక్రూరా ! మా తలిదండ్రులు క్షేమముగా నున్నారా.

అక్రూ : నాయనలారా ! బలరామకృష్ణులారా ! ఏమి క్షేమమని నానోట మనవి సేయగలను ?

సీ॥ ముప్పొద్దు కన్నీరు మున్నీరుగా జార
వాపోవునెమ్మోము వాడియుండ
సరస రసాన్నముల్ కరువౌటను షిక్కంచి
ప్రార్థించు హీన స్వరంబుతోడ

హంసతూలికశయ్య నలరారు మృదుమేను
ధూళిధూసరమయ్యె దూగులాడ
పట్టుదుకూలముల్ గట్టియానందించు
దశమారిమలిన వస్త్రంబుతోడ

ది॥ దైవసములైన సుతులుండి దేవకమ్మ
భర్తతో క్రూరశిక్షకు బాలువడియు
చెరవిముక్తికి నేదియు తెరవులేక
బ్రతుకుచున్నది జీవచ్ఛవంబు పగిది.

కృ : అక్కటా! ఎంతకష్ట మెంతకష్టము. అక్రూరా! దుర్మార్గుడగు కంసుడెందులకై నిన్నిటకు పుత్తెంచెను.

అ : నాయనలారా! మిమ్ములజూచు వేడుకజెప్పి దీసికొని రమ్మని నన్నిటకు బంపించెను.

బల : తమ్ముడా! మన మిర్వుర మీయక్రూరుని వెంబడి మధుర కరుగుదుమా!

కృ : మంచిది. అక్రూరా! రధమాయత్త పరుపుమని మాతల్లి కెరిగించి, ప్రయాణసన్నాహ మొనర్తుము. నేనింతలో నంద యశోదల కీవార్త నెరింగించి వారి యనుమతి గైకొని వచ్చెద. (నిష్క్రమించుదురు)

మధురానగరము—కంసుని సభాభవనము.

బల॥ కృ : మామా! వందనములు.

కంసు : ఓరోరి నీచగొల్లలారా! మీ నక్కవినయము లీ కంసునిముందర సాగిరావు!

కృ : నిజమునిజము. మేమిడఁ బెరింగియే నీకడకరుగు దెంచితిమి.

కంసు : ఎందులకు ?

బల : నీదుర్మదమడంచుటకు.

కంసు : పారుబోతులారా ! చాణూరముష్టికుల నంత మొందించుట ననుకొంటిరెకాబోలు నే.

కృ : ఏమనుకొనినదియు కొన్నిఘడియలలో నీకే తెలియ గలదు. తొందరపడియెదవేల.

కంసు : 29 దైలాగు వసంతరాగం — త్రిశ్ర

ప॥ నోరుమూయరా । ఛి ఛీ ॥నో॥

అ॥ కారులరువ బోకునీదు । కంఠనాళ మెగురనింక ॥నో॥

1 వీరుడవని నాముందర । విర్రవీగుచున్నాడవు పేరుమాపి త్రుళ్ళడంతు నోరివెర్రి గొల్లవాడ ॥నో॥

కృ : ప॥ మదమడంతురా నీదు ॥మ॥

అ॥ వదరుబోత గనుమిదె యమ। సదనంబున కంపువాడ॥

1 సదయుల మాతలిదండ్రుల । చాలహింసబెట్టినావు కదన రంగ మందునిన్ను । కత్తికిబలియిచ్చువాడ ॥మ॥

కం : 2 గొల్లకొంపలెల్లదిరిగి । గోవుల గాయుటగాదిది పిల్లన గ్రోవూదిపాలు । పెరుగుద్రావుటనుకొంటివా ॥నో॥

బల : 2 హింసించితి నఖిలధర్మ । హీనుడవై మసలినావు

కంసాధమ నీముకలజ్జు । కావరమణుగంటజేతు ॥మ॥
కంసు : పోర రామరాజవరద । పూతకి జంపృటగాదిది మా
రణజేతును రండిక బీరములాడగ నేటికి ॥నో॥

[ అంతట కృష్ణుడు కంసుని కత్తితో బొడుచును ]

కం : [ నేలగూలి ] హా ! చచ్చితి చచ్చితి.

( ప్రాణము గోల్పోవును )

కృ : అన్నయ్యా ! బలరామా ! లోకకంటకుడగు నీకీటక మంతరించినది మనకింక తలిదండ్రుల చెరవిముక్తి జేయుదము రమ్ము.

[ అంతట దేవకీవసుదేవులను చెరవిముక్తిజేతురు ]

దేవ : వసు : ( పుత్రులను కౌగలించుకొని ) నాయనలారా ! బలరామకృష్ణులారా ! నేటికిగదా మేము ధన్యులమైతిమి.

కృ : అమ్మా ! మీ అన్న కంసుడంతరించె నిక నుగ్రసేనునకు పట్టముగట్టెదము. మీకంతకన్న నేమికావలయును.

దేవ, వసు : కృష్ణా ! మాకంతకన్న కావలసినదేమి యున్నది అయిన నిట్లగుగాక.

గీ. ధరణిసస్య సమృద్ధియై దనరుగాక
ధర్మమార్గాను చరణంబు దప్పకుండ
ప్రజలబిడ్డలభాతిని పాలనమ్ము
జేయుదురుగాత భూపతుల్ స్థిరముగాను.

కృ : తథాస్తు,

30 బారువరాగం—చతురశ్రి

1 క్షీరాబ్ధిశయనా । శృంగారిమోహనా। కారుణ్యసుందరవదనా పరమపురుషా। ప్రకృతివేషా। హారతిగైకొనుమా ॥క్షీ॥

2 ఇనకులముబుట్టి। జనకజచేపట్టి। దనుజవీరులబడగొట్టి మునులనేలు వినయశీలు। వినుతిజేసెద రామభూలు ॥క్షీ॥

3 మురారినుతభవ హారనిగమగో। చరాపరాత్పరా దేవా హరహర కేశవా। అచ్యుతమాధవా। ధరరామకవినేలరావా

—♦ x ద్య ♦—

ఇది శ్రీరామచంద్రి చరణారవిందవందన, పవనసందనప్రిసాద లబ్ధ కవితాప్రివీణ రుక్మాంగదస గోత్రోద్భవబళ్ళవంశ సుధాబ్ధి సుధాకర, సీతారామరాజతనూభవ, రాజమాంబా గర్భశుక్తి ముక్తాఫల రామరాజ ప్రిణీతంబైన శ్రీకృష్ణలీల యక్షగాన ప్రిబంధమున కృష్ణజననమాది యుగ్రిసేను పట్టాభిషేక పర్యంతము కథాభాగము సర్వము

సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

రాజేశ్వరి ప్రెస్, రాజమండ్రి.